సుంకర వెంకట్ నారాయణకు సీపీఐ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామ సీపీఐ సీనియర్ నాయకులు సుంకర వెంకట్ నారాయణ అనారోగ్య కారణంగా ఎన్నారై హాస్పటల్ నందు చికిత్స పొందుతున్నారు. ఆయనను మంగళవారం సాయంత్రం సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, షేక్ జాన్‌సైదా, పొదిలి మరియదాసు, తదితరులు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

దోమల లార్వాలను నిర్మూలించాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటి, రోడ్లు పరిసరాలు పరిశుభ్రత లేని ప్రాంతాలను మలేరియా మరియు దోమల నిర్మూలనకు పీహెచ్‌సీ అధికారులు, మలేరియా వైద్యులు నిత్యం పరిశీలించి ప్రజలకు వ్యాధులు బారినపడకుండా చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉందని గుంటూరు జిల్లా మలేరియా అధికారి టీ.ఎం.కె సుబ్బరాయనస్ అధికారులకు సూచించారు. జూన్ 1 నుంచి 30వ తేది వరకు నిర్వహించే మలేరియా వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం నుదురుపాడు వైద్య ఆరోగ్య కేంద్రం, అదే విధంగా ఫిరంగిపురం ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బందితో డీఎంవో సమావేశం నిర్వహించి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు దోమ తెరలను తప్పనిసరిగా వాడాలని, గ్రామాల్లో ప్రజల నివాస ప్రదేశాల్లో గాబుల్లో , గుంతల్లో నీరు నిలవ ఉండకుండా జాగ్రత్తలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. అనంతరం వైద్య సిబ్బందితో నుదురుపాడులో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మలేరియా సత్తెనపల్లి సభ ఇన్‌స్పెక్టర్ బి.చంద్రశేఖర్, మలేరియా హెల్త్ అసిస్టెంట్ ఎం.పీ. కిరణ్‌బాబు, పీహెచ్‌సీ వైద్యులు ఫరీనా బేగం, యానీ గ్రేస్, ఎస్తేరు, స్వేత, సీహెచ్‌వోలు వెంకటరమణ, ఎన్.వి.లక్ష్మి, పీ.హెచ్.ఎన్‌లు, సూపర్‌వైజర్లు, హెచ్.వి.లు, ఎల్.యం.హెచ్‌పిలు, ఏఎన్‌యంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగాల శిక్షణా తరగతులు

– చైర్మన్, డాక్టర్ ఈవీ నారాయణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్–2 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలలో తొలి బ్యాచ్‌లోనే 50 శాతం అభ్యర్థుల విజయం సాధించిన ఉత్సాహంతో ఇప్పుడు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ నిరుద్యోగులకు చేయూతనివ్వాలనే లక్ష్యంతో బ్యాంకు ఉద్యోగాలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్, డాక్టర్ ఈవి నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తేదీ బుధవారం 9 గంటలకు పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ శివారులోని కౌండిన్యపురంలో ఈ శిక్షణా తరగతులు ప్రారంభమవుతా యన్నారు. ఈ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్, డాక్టర్ వడ్లమాని రవి, కమర్షియల్ టాక్సెస్ విశ్రాంత అడిషనల్ కమిషనర్, కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఎకాడమిక్ డీన్ వై. సత్యనారాయణ, ఇన్కమ్ టాక్స్ విశ్రాంత ఉన్నతాధికారి బొలగాని గోపీనాథ్, జీఎస్టీ చీఫ్ కమిషనర్, ఎస్. రవిశంకర్ నారాయణ్, టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు తదితర ఐఏఎస్, ఐఆర్ఎస్ అధికారులు పాల్గొంటారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల ప్రవేశ పరీక్షలలో అత్యంత అనుభవం గల నిపుణులైన అధ్యాపకులతో, ఆర్థిక భారం మోయలేని, నిరుద్యోగ యువతకు, కేవలం ఫ్యాకల్టీకి, ఇతర నిర్వహణ ఖర్చులకు మాత్రమే సరిపడే, అతి తక్కువ ఫీజులతో ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఆరోగ్యశ్రీ రాష్ట్ర కార్యాలయ బోర్డులు తొలగింపు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి జాతీయ రహదారి పక్కనే ఉన్న డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ రాష్ట్ర కార్యాలయం బోర్డును మంగళవారం తెలుగు యువత నాయకులు తొలగించారు. ఎన్టీఆర్ వైద్య సేవ కార్యాలయం పేరుతో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.

వైసీపీ మాజీ కౌన్సిలర్ కాళిదాసు సత్యంపై దాడి

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణం 16వ వార్డు మాజీ కౌన్సిలర్ విజయ సత్యంపై మంగళవారం ఉదయం తెనాలి ప్రధాన సెంట ర్లోని పెమ్మసాని థియోటర్ వద్ద ఉన్న జాహ్నవి హోటల్ వద్ద అదే వార్డుకు చెందిన అబ్దుల్లా కత్తితో దాడికి పాల్పడి పరారైనాడు. వీరిద్దరూ పూర్వపు మిత్రులేనని అబ్దుల్లా బియ్యం డీలర్‌గా ఉన్నప్పటి నుండి వీరి మధ్య వైరం ప్రబలిందని తెనాలి పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి రెండు టీంలతో అబ్దుల్లా కోసం గాలిస్తున్నామని త్వరలో అతన్ని పట్టుకుంటామని తెలిపారు. సత్వరమే సత్యంను చికిత్స కోసం తెనాలి గవర్నమెంట్ హాస్పటల్‌కు తరిలించి నట్లు పేర్కొన్నారు. డాక్టర్లు సత్యంకు ప్రాణభయం లేదని చెప్పారని అన్నారు.

అమరావతి పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర-తాడికొండ : రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తాడికొండ నియోజకవర్గ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కోరారు. సచివాలయంలో సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతి నిర్మాణ పనులు, భవిష్యత్తు ప్రణాళిక తదితర అంశాల గురించి చర్చించారు. అమరావతి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

పొన్నూరు ఎంఈఓ రుద్రపాటి శోభా చంద్ సస్పెండ్

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండలం విద్యాశాఖ అధికారి రుద్రపాటి శోభా చంద్ సస్పెండ్ చేస్తూ జిల్లా ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై వాట్సాప్ గ్రూపులో తప్పుడు ప్రచారం చేయడంపై జిల్లా అధికారుల విచారణ చేపట్టారు. వాస్తవమని తేలడంతో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు లింగేశ్వరరెడ్డి సస్పెండ్ చేశారు. జగన్ ఫాలోవర్స్ గ్రూపులో పోస్టులు పెట్టడంపై పలు విమర్శలు వెల్లువెత్తాయి.

నాలుగు దశాబ్దాల తరువాత
గుంటూరుకు దక్కిన కేంద్ర మంత్రి పదవి

– జయహో చంద్రశేఖర్ అంటున్న గుంటూరు ప్రజలు

విశాలాంధ్ర-గుంటూరు : రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరైన గుంటూరు జిల్లాకు నాలుగు దశాబ్దాల అనంతరం కేంద్రంలో మంత్రి పదవి దక్కింది. దీంతో గుంటూరు ప్రజల్లో హర్షం..ఆనందం వ్యక్తమవుతుంది. అనాదిగా కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు కంచుకోటగా ఉన్న గుంటూరు పార్ల మెంటు సభ్యులకు కేంద్ర మంత్రి పదవి గత నాలుగు శతాబ్దాలుగా అందని ద్రాక్షగా మారింది. తెనాలి ప్రాంతానికి చెందిన ఎన్నారై డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సార్వత్రిక ఎన్నికలకు నాలుగు నెలల ముందు బుల్లెట్ లాగా దూసుకొచ్చి ఎవరు ఊహించని రీతిలో గుంటూరు పార్లమెంటు అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి, తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. సామాన్య కుటుంబంలో జన్మించిన పెమ్మసాని

కొత్త రఘురామయ్య

స్వయంకృషితో ఎదిగి దేశ విదేశాల్లో ఆన్‌లైన్ విద్యా విధానంలో నిష్ణాతునిగా పేరు ప్రతిష్టలు సాధించారు. ఆయన కృషి, పట్టుదల, తెలివితేటలకు ముగ్ధుడైన చంద్రబాబు ఎన్డీఏ కూటమి మంత్రి వర్గంలో అవకాశాలు రావడంతో చంద్రశేఖర్‌కు కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించారు. స్వర్గీయ కొత్త రఘురా మయ్య 1957వ సంవత్సరం నుండి 23 ఏళ్ల పాటు గుంటూరు పార్లమెంటు సభ్యులుగా కొనసాగారు. అప్పట్లో ఆయన కేంద్ర మంత్రివర్గంలో పలు కీలకమైన మంత్రి పదవులను చేపట్టారు. ఇప్పటివరకు గుంటూరు పార్లమెంటు అభ్యర్థులకు మంత్రి పదవులు లభించలేదు. నాటి గుంటూరు జిల్లాలో తెలుగు దేశం పార్టీ నుండి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందిన ఉమారెడ్డి వెంకటే శ్వర్లు 1996వ సంవత్సరంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రిగా పని చేశారు. నూతనంగా కేంద్ర గ్రామీణ అభివృద్ధి, టెక్నాలజీ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడతా రని, గత ఐదేళ్లుగా అభివృద్ధి ఆడవాళ్ళ లేని రాజధాని అమరావతితో పాటు గుంటూరు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిద్దాం.





ఆరోగ్యశ్రీ కార్డు దారులందరికీ నూరు శాతం వైద్యం

– జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉన్న ప్రతి పేషంట్‌కు నూటికి నూరు శాతం వైద్యం అందించాలని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జీజీహెచ్‌లోని నాట్కోలో ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన ప్రతి పేషంట్‌కు ఆరోగ్యశ్రీ అందలేదని బాధపడకుండా ఉండేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఈ విషయంపై వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డిఎంఈ, మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రులతో సమీక్ష చేస్తారని అయన చెప్పారు. ప్రతి వైద్యుని ఆరోగ్యశ్రీ పని తీరు గురించి సమీక్ష చేస్తారని, ఎన్ని ఆరోగ్య కేసులు చేస్తున్నారా లేదా అనేది వైద్యుల పని తీరుపై క్షేత్ర స్థాయిలో పరిశీలన కూడా చేస్తున్నారని అయన చెప్పారు. ఈ విషయంలో ప్రతి వైద్యుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి వైద్యుడు వ్యక్తిగత పని తీరును మెరుగుపర్చుకోవాలని, ఆరోగ్య మిత్ర పర్యవేక్షణ పూర్తిగా ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణలో ఉండాలన్నారు. లేకపోతే ఆరోగ్య మిత్రల ద్వారా పని చేయించుకోవడం కష్టంగా ఉంటుందని అయన చెప్పారు. ఆరోగ్య మిత్ర సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఉందని, సెలవు దినాల్లో కూడా కొంతమంది తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పని చేస్తూ ఆరోగ్యశ్రీ లబ్దిదారులకు పథకం అందేవిధంగా కృషి చేయాలన్నారు. అందుకు ఆరోగ్య జిల్లా కో-ఆర్డినేటర్ సహకరించాలన్నారు. ప్రతి వార్డులో వైద్యులు, ఆరోగ్య మిత్ర, డిఈఓలతో సమన్వయంతో పని చేస్తూ ఆరోగ్యశ్రీని బలోపేతం చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీలో 40 మంది పని చేశారని, వారందరూ వివిధ విభాగాల్లో పని చేశారన్నారు. ఆయా విభాగాల్లో పని చేస్తున్న సిబ్బందికి వారి అవసరాలను గుర్తించి ప్రతి నెల అయిదు లక్షల జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, మానసిక విభాగం హెచ్ఓడి డాక్టర్ ఉమాజ్యోతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట కిరణ్, జాయింట్ డైరెక్టర్ సుధారాణి, ఏడి సీహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కోలాహలంగా పోలేరమ్మ తిరునాళ్ళ

విశాలాంధ్ర-పెదనందిపాడు : పెదనందిపాడు గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ళ మంగళవారం కోలాహలంగా జరిగింది. మహిళలు గ్రామంలో ప్రదర్శనగా వెళ్లి అమ్మవారికి తలంటు కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. చౌదరీస్ యూత్ ఆధ్వర్యంలో ప్రభను ఏర్పాటు చేసి మేళ తాళాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఎన్ ఎస్ బి కోల్డ్ స్టోరేజ్ అధినేత నంగినేని నరేంద్రబాబు ఏర్పాటుచేసిన కాంతారా, కాళికాదేవి, హనుమాన్‌ల వేషాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గుడి నిర్వాహకులు భారీవిద్యుత్తు ప్రభను నిర్మించి తిరునాలకు శోభను తీసుకొచ్చారు. పూజారులు కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

31వ వార్డులో కమీషనర్ పర్యటన

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పురపాలక సంఘం 31వ వార్డులో తెనాలి మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న మంగళవారం పర్యటించారు. సైడు కాలువలలో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలను వార్డు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్, కార్మికులకు సూచనలిస్తూ వార్డులలో ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కాలువలలో నీరు సక్రమంగా పారుదల అయ్యేవిధంగా కాలువలను శుభ్రపరచాలని చెప్పారు. కార్యక్రమంలో శానిటరి అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం తపించే 'సీబీఎన్'

– టీడీపీ బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకై నిరంతరం తపించే నిత్య కృషీవలుడు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ ప్రకటించి నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టీడీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి అభ్యర్థిగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించిన సందర్భంగా టీడీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా బీసీ నాయకులు హిందూ కాలేజీ సెంటర్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భ ంగా శ్రీనివాస్ మాట్లాడుతూ టీడీపీ అన్న ఎన్టీఆర్ రెక్కల కష్టం నుండి పుడితే.. చంద్రబాబు చెమట చుక్కల నుండి బలమైన రాజకీయ శక్తిగా రూపుదిద్దుకుందని ప్రశంసించారు. విద్యార్థి దశ నుండి నిరంతరం ప్రజల్లో ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని, దేశానికి, రాష్ట్రానికి దశ, దిశ నిర్దేశం చేసింది చంద్రబాబు నాయుడు మాత్రమేనని పేర్కొన్నారు. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన అనుభవంతో రాష్ట్రాభివృద్ధికి అయన ఎనలేని కృషి చేశారని, చంద్రబాబు 75 సంవత్సరాల వయసులో కూడా యువకుడి లాగా కష్టపడుతూ, సమాజ హితం కోసం, రాష్ట్రం అభి వృద్ధి కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం సంకల్ప బలంతో ముందుచూపుతో పని చేస్తు న్నారని కొనియాడారు. గొప్ప విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని, రాష్ట్రాన్ని ముందుకు నడప గలిగే వ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు. 14 ఏళ్ల పాటు చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిమ్మల శేషయ్య, చావలి శ్రీనివాసరావు, హనుమంత రాజు, రాచకొండ లక్ష్మయ్య, సూరే శ్రీనివాస్, దేవేళ్ళ మల్లికార్జునరావు, వేంపాటి విజయలక్ష్మి, మేకపోతుల సోమశేఖర్, గుంటి నరసింహారావు, మోకరాల రాము, నల్లమేకల శ్రీనివాసరావు, మహేంద్ర తదితర బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంసెట్ ఫలితాల్లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు : ఎంసెట్ ఫలితాల్లో విజ్ఞాన్ జూనియర్ కాలేజీకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి అందరికంటే ముందు వరుసలో నిలిచారని విజ్ఞాన్ జూనియర్ కళాశాలల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె.మోహన్‌రావు మాట్లాడుతూ వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలకు చెందిన ఐ.హనీత్ (387), టి. సంజయ్ తేజ (494), ఏ. రోహన్ (904), సీ. రేవంత్ (957), పీ. అమర లోకేష్ (1015), పీ. గౌతమ్ (1195), కే.కారుణ్య (1206), ఎం. నాగసాయి ప్రకాష్ (1219), బీ. యోగ విజయ్ కుమార్ (1369), సీహెచ్. వెంకట ఉదయ్, ఆదిత్య (1377), కే. దక్షిణ్ (1777), ఎం. వివేక్ పూజిత్ కుమార్ (1964) ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ప్రణాళికబద్ధమైన విద్యాబోధన వల్లనే అన్ని పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని వెల్లడించారు. 47 ఏళ్లకుపైగా అనుభవం, అవగాహనతో తాము విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులతో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు జె.మోహన్‌రావు, వై.వెంకటేశ్వరరావు, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఏపీ ఈఏపీ సెట్లో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు

స్టేట్ టాప్ టెన్లో నాలుగు ర్యాంకులు కైవసం చేసుకున్న భాష్యం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఏపీ ఈఏపీ సెట్ - 2024 ఫలితాలలో భాష్యం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. మంగళవారం విడుదలైన ఫలితాలలో ఎం. జిష్ణుసాయి స్టేట్ ఫస్ట్ ర్యాంక్, ఎం. సాయి యశ్వంత్ రెడ్డి స్టేట్ 2వ ర్యాంకు, కె. మనీష్ చౌదరి 5వ ర్యాంకు, కె.ప్రభాస్10వ ర్యాంకు, కె. హర్షిత స్టేట్ 16వ ర్యాంకు, ఎస్.ప్రణయ్ విక్టర్ 25వ ర్యాంకు, ఎం.శ్రీచరిత సాయి 29వ ర్యాంకు, టి.మునికార్తీక్ 35వ ర్యాంకు, పి.శ్యామ్ 49వ ర్యాంకు, కె. చైతన్య 54వ ర్యాంకు, ఎం.సాయిజస్వంత్ రెడ్డి 61వ ర్యాంకు, ఆర్.రాజ్ శ్రీవర్ధన్ స్టేట్ 83వ ర్యాంకు వంటి 100లోపు 12 స్టేట్ ర్యాంకులతో భాష్యం ది బెస్ట్ అని నిరూపించారని రామకృష్ణ పేర్కొన్నారు. భాష్యం విద్యార్థులు వరుసగా రెండో సారి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడంతో పాటు టాప్ టెన్లో నాలుగు ర్యాంకులు కైవసం చేసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. భాష్యం ఐఐటీ జేఈఈ అకాడమీ, మెడెక్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో తిరుగులేని ఫలితాలు సాధించారన్నారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో కూడా భాష్యం విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఈఏపీ సెట్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు చైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

CHANGE OF NAME

I, **KATAKAM LAKSHMI SAMBRAJYAM** (Old Name), W/o. **KATAKAM VENKATESWARLU**, Resident of Flat No.224, Block-E, Janachaitanya Happy Homes, Ratnagiri Nagar, Palakaluru Road, Guntur - 522006, Guntur District, Andhra Pradesh. I have changed my name as **KATAKAM LAKSHMI SAMRAJYAM** (New Name) W/o. **KATAKAM VENKATESWARLU.** Hereafter my name is known as **KATAKAM LAKSHMI SAMRAJYAM** (New Name) W/o. **KATAKAM VENKATESWARLU.**

CHANGE OF NAME

I, **PATTAN JILEKHABEGHUM** (Old Name), W/o. **SHAIK JAN SHAIDA,** Resident of Door No.2-194/1, Water Tank Bazar, Thuraka Palem, Mangalagiripadu, Medikonduru Mandal, Guntur District - 522438, Andhra Pradesh. I have changed my name as **SHAIK JILEKHA BEGUM** (New Name) W/o. **SHAIK JAN SHAIDA.** Hereafter my name is known as **SHAIK JILEKHA BEGUM** (New Name) W/o. **SHAIK JAN SHAIDA.**

RIGHT PLACE FOR THE BRIGHT PEOPLE

VIGNAN PHARMACY COLLEGE

(Autonomous)

Accredited by NAAC with 'A++' & NBA (B. Pharmacy)

Approved by PCI, New Delhi, Govt of A.P. & Permanent Affiliation to JNTU KAKINADA

Vadlamudi, Chebrole (Md), Guntur (Dt). Pin - 522213. Ph : 0863 – 2347768,69,34. Cell: 09347518648

Applications are invited from Deserving Candidates for the post of

Professors/ Assoc. Professors/ Asst. Professors

Eligibility: M. Pharmacy, Ph.D & Pharm.D from reputed Institutions.

Courses : B. Pharmacy, Pharm.D & M. Pharmacy (Pharmaceutics, PA).

Salary: As per AICTE & PCI norms.

Faculty Required Departments

Pharmaceutics, Pharmaceutical Chemistry, Pharmacology, Pharmacy Practice & Pharmacognosy.

Eligible candidates may send their resume along with relevant certificates to the office E-mail on or before **20.06.2024.**

Short listed candidates will be intimated through official E-mail/ Mobile sms.

Website: www.vignanpharmacycollege.in

Dt:11-06-2024 E-mail: vpcvoffice@gmail.com Principal

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఈ గెలుపు ప్రజా గెలుపు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం జనసేన ఆధ్వర్యంలో తాళ్లూరు సాయిబాబా దేవాలయం నుండి మల్లాది వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య టీడీపీ నేతలు పాల్గొని మాట్లాడుతూ పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గెలిస్తే పాదయాత్ర చేస్తామని గెలిచిన సందర్భంగా పాదయాత్ర చేసినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా అత్యధిక మెజార్టీతో పొందిన భాష్యం ప్రవీణ్ పెదకూరపాడు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాలని దేవుని ప్రార్థించినట్లు వారన్నారు. ముఖ్యంగా 75 తాళ్లూరు టీడీపీ, జనసేన నేతలు అనేక సమస్యలు ఎదురైనప్పటికీ పార్టీ కోసం కష్టపడి ప్రవీణ్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి వెంకటరెడ్డి, జన్నవరపు కోటిరెడ్డి, నియోజవర్గ ఎస్సీ సెల్ నాయకులు జంగాల ప్రసాదు, దాయుద్ దత్తు, యన్నం శ్రీనివాసరెడ్డి, కళ్ళం సుందర్ రామిరెడ్డి, రావులపాటి అనిల్, బలుసుపాటి శ్రీనివాసరావు, పోతుకుంట గోపి రాజేష్, ఆవుల శంకర్, ధనలక్ష్మి, సీతామహాలక్ష్మి, నరసమ్మ, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

విత్తన షాపులు ఏడీఏ మస్తానమ్మ తనిఖీ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలంలోని విత్తన షాపులను నరసరావుపేట ఏడిఏ మస్తానమ్మ, స్థానిక వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. వివిధ విత్తన షాపులలో స్టాక్ రిజిస్టర్‌లను, ఇన్వాయిసులను, సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్లను, స్టాక్ నిల్వలను పరిశీలించారు. సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్స్ లేకుండా డీలర్లు ఎవరు విత్తనాలు అమ్మవద్దని ఆదేశించారు. ఎవరైనా అనుమతి పత్రాలు లేకుండా విత్తనాలు విక్రయించినట్లయితే విత్తన చట్టం 1983 ప్రకారం చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొనసాగుతున్న వైద్య సేవలు

విశాలాంధ్ర-రెంటచింతల : రెంటచింతలలో అతిసారం నివారణకు వైద్య సేవలు కొనసాగుతున్నాయి. స్థానిక పీహెచ్‌సీ వైద్యులు నర్రా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వడ్డెర బావి వీధిలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 33 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. వైద్యాధికారి రాజారావు అధ్వర్యంలో పది చోట్ల నీటి నమూనాలు సేకరించారు. గుంటూరు వైద్యశాలకు పరీక్షల నిమిత్తం పంపించారు. మురుగు కాల్వలలో ఉన్న మంచినీటి పైపులు తొలగించే వరకు మినరల్ వాటర్ తాగాలని రెంటచింతలలో పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు దండోరా వేయించారు.

పాఠశాలలకు పాఠ్యపుస్తకాల సరఫరా

విశాలాంధ్ర-రెంటచింతల : పాఠశాలలు పునఃప్రారంభం కానున్న తరుణంలో పాఠ్యపుస్తకాలను సకాలంలో అందించాల్సిన అధికారులు వాటి సరఫరాలో జాప్యం చేస్తున్నారు. దీంతో పాఠశాలలు తెరిచే లోగా అన్ని తరగతుల పాఠ్య పుస్తకాలు అందుతాయా లేదా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. మండలంలోని 38 పాఠశాలలకు దాదాపు 42 వేల పాఠ్యపుస్తకాలు సరఫరా కావాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 15,226 పాఠ్యపుస్తకాల సరఫరా మాత్రమే జరిగింది. అదేవిధంగా స్టూడెంట్ కిట్స్ 3,626 మాత్రమే అందాయి. సెమిస్టర్-1లో కొన్ని పుస్తకాలు సరఫరా కావాల్సి ఉండగా, సెమిస్టర్-2లో పుస్తకాలను ఇంకా సరఫరా చేయలేదు. 6,7 తరగతులకు గణితం, సైన్స్, ఆంగ్లం సాంఘికశాస్త్రం పుస్తకాలు సరఫరా కాలేదు. సెమిస్టర్-2లో 1 నుంచి 5 తరగతులకు గణితం, పర్యావరణ పుస్తకాలు సరఫరా చేయలేదు. 6 నుంచి 10వ తరగతుల వరకు సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం, గణితం పుస్తకాల సరఫరా కూడా అంతంత మాత్రమే. 7వ తరగతికి హిందీ పాఠ్యపుస్తకాలు సరఫరా లేదు. మండల కేంద్రాల నుంచి పాఠశాలలకు పాఠ్య, నోటు పుస్తకాల సరఫరా ప్రస్తుతం ఆగింది. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోపు పాఠ్య పుస్తకాలు, స్టూడెంట్ కిట్స్ సరఫరా చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

చంద్రబాబుకు అవగాహన ఓటర్ల చైతన్య సభ బృందం అభినందనలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న ప్రజల ఆకాంక్ష నెరవేరిందని, ఆయన ప్రమాణ స్వీకారం సందర్భంగా అవగాహన ఓటర్ల చైతన్య సభ బృంద సభ్యులు అభినందనలు తెలియజేశారని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్న కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ ఓటర్ల చైతన్య సభ బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ పాలకుడిగా ఎంతో అనుభవం ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందనటంలో సందేహం లేదన్నారు. కేంద్ర, ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కావటం సాధ్యం చేయటం జరుగుతుందని, గెలుపు నేర్పుతున్న పాఠాలను సక్రమంగా స్వీకరించి ముందడుగులు వేస్తే ప్రజలు ఇచ్చిన తీరుకి న్యాయం జరుగుతుందని చంద్రబాబుపై తమకు నమ్మకం ఉందన్నారు. విద్యావేత్త ఇ.చంద్రయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సాధించిన నిస్సందేహంగా ఘన విజయమని, రాజకీయ పండితుల అంచనాలను మించిపోయి 164 సీట్లు గెలుచుకోవటం అసాధారణమైన విషయమని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగించాలని ఉవ్వెత్తున, ఉప్పెనలా కదిలివచ్చి కసితో ఓటు వేసిన ఓటర్లందరూ సంతృప్తి చెందేలా పాలన సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరయ్య, మల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాకు ఐదుగురికి మంత్రి పదవులు!

- కూటమి నాయకులతో సమాలోచనలో చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా : ఐదున్నర కోట్ల ఆంధ్రుల రాజధాని అమరావతి కేంద్రంగా ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఐదుగురికి మంత్రి పదవులు దక్కే అవకాశం ఉంది. మంగళగిరి నియోజకవర్గ నుంచి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే నారా లోకేష్, తెనాలి నియోజకవర్గ నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన నాదెండ్ల మనోహర్‌ల పేర్లు ఖరార య్యాయి. గత ఏడాదికి ముందు పల్నాడు జిల్లాలో నిస్తేజంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపి, చైతన్యవంతం చేసి మాజీమంత్రి అంబటి రాంబాబుపై పోటీ చేసి గెలుపొందిన మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ, మాచర్ల నుంచి గెలుపొందిన జూలకంటి బ్రహ్మారెడ్డితో పాటు ఐదేళ్లు, పదేళ్ల పాటు టీడీపీ జిల్లా అధ్యక్షులుగా పని చేసి, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనే యులకు మంత్రి వర్గంలో స్థానం కచ్చితంగా లభిస్తుందని టీడీపీ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. మరోవైపు ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి ఎస్సీ రిజర్వ్ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాల్సి వస్తే వేమూరు ఎమ్మెల్యే, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే, మాజీ ఐఏఎస్ అధికారి బూర్ల రామాంజనేయులు పేర్లు వినిపిస్తున్నాయి. రాజధాని కేంద్రంగా ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లాలో కూటమి అభ్యర్థులు ఎన్నికల్లో స్వీప్ చేశారు. వివిధ సమీకరణల నేపథ్యంలో జిల్లాకు ఐదు మంత్రి పదవులు తప్పకుండా వస్తాయని జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నేడు జరగబోయే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఎవరెవరికి మంత్రి పదవులు కేటాయిస్తారో వేచి చూడాల్సి ఉంది.

పెమ్మసానికి ఆత్మీయ ఆహ్వానం

▲ కేంద్ర కమ్యూనికేషన్, గ్రామీణాభివృద్ధి మంత్రులను కలిసిన పెమ్మసాని

▲ చంద్రబాబు ప్రమాణ స్వీకారం తరువాత కేంద్ర సహాయ మంత్రిగా పెమ్మసాని బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-గుంటూరు : ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం కేంద్ర సహాయమంత్రిగా పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకుంటాను' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య, ఎం.సింధియాను ఢిల్లీలో డాక్టర్ పెమ్మసాని విడివిడిగా మంగళవారం కలిశారు. తమను కలిసేందుకు వచ్చిన పెమ్మసానిని ఇరువురు కేంద్ర మంత్రులు ఆత్మీయంగా ఆహ్వానించారు. కేంద్ర మంత్రులకు పుష్ప గుచ్ఛం ఇచ్చిన అనంతరం పెమ్మసాని శాలువాతో చిరు సత్కారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ ఇరువురు నాయకులను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ సమస్యలపై త్వరలోనే పూర్తి వివరాలు అందజే స్తానని, అలాగే గ్రామీణ అభివృద్ధితో పాటు కమ్యూనికేషన్స్, గుంటూరు పార్లమెంట్ పురోగతి దిశగా పని చేస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బుధవారం జరగ బోయే చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్ర మం అనంతరం తాను పూర్తిస్థాయిలో కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తానని కేంద్ర మంత్రులకు పెమ్మసాని వివరించారు. పెమ్మసానితో పాటు ఆయన సతీమణి డాక్టర్ పెమ్మసాని శ్రీరత్న కూడా ఉన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు

- కమిషనర్ కీర్తి చేకూరిత

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రజలు తిలకించేందుకు బుధవారం గుంటూరు నగరంలో 14 ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశామని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కేసరపల్లి వద్ద ఉదయం 11:27 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారని, ప్రమాణ స్వీకార కార్యకమాన్ని నగర ప్రజలు తిలకించడానికి వీలుగా గుంటూరు నగరంలోని ప్రధాన కూడళ్ళు అయిన బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ సర్కిల్, బారా ఇమాం పంజా సెంటర్, పొన్నూరు రోడ్‌లోని తూర్పు ఎంఎల్ఏ కార్యాలయం వద్ద, మాయా బజార్ సెంటర్, పాత గుంటూరు ఆంజనేయ స్వామి గుడి వద్ద, హిమని సెంటర్, ఏటుకూరు రోడ్‌లోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి గుడి వద్ద, నాజ్ సెంటర్, డొంక రోడ్‌లోని ఓంకారం గుడి వద్ద, ఎన్టీఆర్ స్టేడియం, శ్రీనివాసరావుపేటలోని పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఏ కార్యాలయం వద్ద, గుజ్జనగుండ్ల సెంటర్, అమరావతి రోడ్, మిర్చి యార్డ్ వద్ద ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, గాంధీ పార్క్ లను విద్యుత్ దీపాలతో అలంకరణ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ అనురాధకు మంత్రి పదవి ఇవ్వాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఎమ్మెల్సీ అనురాధకు మంత్రి పదవి ఇవ్వాలని పల్నాడు జిల్లా జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం అధ్యక్షులు చిల్లపల్లి సత్యం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామంలో జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి సత్యం మాట్లాడుతూ ఏపీ శాసన మండలి సభ్యులు పంచు మర్తి అనురాధ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి శాసన మండలికి ఎంపిక అయిన చేనేత వర్గానికి చెందిన ఏకైక మహిళా నేత అని, చంద్రబాబు నాయుడు అరెస్ట్ సమయంలో నారా భువనేశ్వరి వెంట నిజం గెలవాలి కార్యక్రమంలో అండగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే చేనేత కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చేనేత రంగం కూడా గత ప్రభుత్వ విధానం వలన అన్ని రాయితీలు ప్రోత్సాహకాలు కోల్పోయారని, చేనేత వర్గానికి చెందినవారు పరిపాలన బృందంలో ఎవరూ లేకపోవటమే ఇందుకు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బండారు వేంకటేశ్వర్లు. గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలు సామ్రాజ్యం, వెంకట్రావ్, రామారావు, బ్రహ్మయ్యతో పాటు పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ దీపాల అలంకరణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం 11.27 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పండగ వాతావరణం ప్రతిబింబించేలా జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించడం జరిగింది. జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయం, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, నగర పాలక సంస్థ కార్యాలయం, గాంధీ పార్కు తో పాటు వివిధ శాఖల కార్యాలయా లలో విద్యుత్ దీపాల ఏర్పాటుతో వెలుగులు కాంతులీనుతున్నాయి. అదే విధంగా కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని ఐటి పార్క్ సమీపంలో జరిగే ముఖ్య మంత్రి ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలందరూ చూసేందుకు వీలుగా జిల్లాలోని ముఖ్య కూడళ్ళు, మున్సిపల్ కార్పొరేషన్ మరియు పురపాలక సంఘాలలోని ముఖ్య కూడళ్ళు, కళ్యాణ మండపాలలో ఏర్పాటు చేయడం జరిగింది. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలు వీక్షించేందుకు ఎస్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు.

ఏపీఈ ఏపీ సెట్-2024 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యా సంస్థల విద్యార్థులకు ర్యాంకులు

విశాలాంధ్ర-గుంటూరు : ఏపీ ఈ ఏపీ సెట్ 2024 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యా సంస్థల విద్యార్థులు స్టేట్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగాలలో 1,2,3,4,5,6,7,8,9 ర్యాంకులు సాధించారు. గుంటూరు శ్రీచైతన్య విద్యా సంస్థల విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో 29వ ర్యాంకు కె.జెశ్వంత్ కుమార్, హరి సాయి శ్రీ తేజకు 58వ ర్యాంకు, ఎం.మూర్తి మణిదీప్‌కు 77వ ర్యాంకు, సయ్యద్ రాయన్ అహ్మద్‌కు 88వ ర్యాంకు, కె.వెంకట ప్రసూన్‌కు 111వ ర్యాంకు, ఎం.శివ జ్యోతిరాదిత్యకు 131వ ర్యాంకు, చల్లా ఈషాన్ ప్రణీల్‌కు 134వ ర్యాంకు, సీహెచ్. సాయి ప్రణవ్‌కు 143వ ర్యాంకు, వి.కుషాల్ మాధవ్‌కు 144వ ర్యాంకు, కె.ధనుష్‌కు 164వ ర్యాంకు, బి.అభిలాష్‌కు 174వ ర్యాంకు, జె.అవినాష్ నాయుడుకు 183వ ర్యాంకు, కె.సుమంత్ రెడ్డికి 194వ ర్యాంకు సాధించారు. అలాగే ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో వెయ్యి లోపు 125 ర్యాంకులు, 2వేలు లోపు 151 ర్యాంకులు, 5వేలు లోపు 352 ర్యాంకులు, 10వేలు లోపు 851 ర్యాంకులు సాధించారు. ఈ ర్యాంకులతో 98.7 శాతం క్వాలిఫై సాధించారు. విద్యార్థులను ఎగ్జిక్యూటీవ్ ఏజీఎం దుర్గాప్రసాద్, డీన్ కిషోర్, డీన్ చంద్రశేఖర్, డీన్.సురేష్, అన్ని క్యాంపస్‌ల ప్రిన్సిపల్స్ అభినందించారు.

పవన్ కళ్యాణ్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జనసేన పార్టీ శాసనసభా పక్ష నేత పవన్ కళ్యాణ్‌కి ఆహ్వానం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి మంగళవారం సాయంత్రం పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌కి ఆహ్వానం అందించారు.

నేడే ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్న భాష్యం ప్రవీణ్

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఈ నెల 12వ తేదీన గన్నవరంలో జరిగే ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి పెదకూరపాడు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ శ్రేణులు హాజరు కావాలని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణు పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన నేత పవన్ కళ్యాణ్, పురందేశ్వరి, ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం జరుగుతున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ వివిధ రాష్ట్రాల నుండి ముఖ్యమంత్రులు హాజరైనట్లు తెలిపారు. పెదకూరపాడు నియోజవర్గం నుండి ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఏపీ ఈఏపీ సెట్లో ఆర్క విద్యార్థుల విజయ పరంపర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఏపీ ఈఏపీ సెట్ - 2024 ఫలితాలలో ఆర్క కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని కళాశాల డైరెక్టర్లు అనిల్ కుమార్, వాసు బాబు, డీన్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం విడుదలైన ఫలితాలలో ఇంజనీరింగ్ విభాగంలో 1000 లోపు ఇద్దరు, 5,000 లోపు 14 మంది విద్యార్థులు, 10,000 లోపు 32 మంది, 15000 లోపు 65 మంది, 20000 లోపు 90 మంది విద్యార్థులు అలాగే బైపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో 202వ ర్యాంకుతో పాటు 500 లోపు నలుగురు విద్యా ర్థులు, 1000 లోపు 8 మంది, 5000 లోపు 35 మంది, 10,000 లోపు 80 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీవిద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.

ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు : తుళ్ళూరు మండలం నెక్కల్లు గ్రామంలో ఈ నెల 15, 16, 17 తేదీలలో ఉచితంగా వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, ఈ నేపథ్యంలో ఈ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని స్టెప్ ప్రిన్సిపల్ డాక్టర్ బత్తుల క్రిష్ణయ్య, రాష్ట్ర కో-ఆర్డినేటర్ పావని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కొరిటిపాడులోని స్టెప్ కార్యాలయంలో 'ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులలో, ఉపాధ్యాయులలో, తల్లితండ్రులలో ఉన్న శక్తి, సామర్థ్యాలను వెలికితీయడానికి, వారిలో ఉన్న ఆత్మన్యూనత భావాన్నీ పోగొట్టి, ఆత్మవిస్వాసాన్ని నింపి వారు ఉన్న రంగంలో శక్తి వంతులుగా తీర్చిదిద్ది మంచి సమాజం ఏర్పాటు కోసం జరుగుతున్న ఈ ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఉచిత భోజన, వసతి ఏర్పాటు చేసి నిష్ణాతులైన సైకాలజిస్టులు, వ్యక్తిత్వ వికాస నిపుణులతో శిక్షణ ఇవ్వబడుతుందని తెలియజేశారు. ఈ శిక్షణకు హాజరు కావాలనుకునే వారు 9666813833, 7386883244 నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, శరత్, మల్లికార్జున్, సతీష్ బాబు, రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా అన్నదాత సుఖీభవ సేవాసమితి

విశాలాంధ్ర- తెనాలి : అన్నదాత సుఖీభవ తెనాలి వారి సౌజన్యంతో గత 50 రోజులుగా తెనాలి, బోసురోడ్డులోని శ్రీపొట్టిశ్రీరాములు విగ్రహం సెంటర్లో ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రం ద్వారా మంచినీరు, మజ్జిగ అందించామని, దీనికి సహకరించిన దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి సహాయ సహకారాలు అందిచారని వారికి ధన్యవాదాలు తెలిపారు. వీటిలో భాగంగా మలినేని ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ చదువుతున్న పేద విద్యార్థినికి దాసరి కోటేశ్వరరావు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. విజయవాడలో ఇంటర్ చదువుతున్న విద్యార్థికి రూ.52 వేల రూ, హెల్పింగ్ హాండ్స్ వారు రూ.20వేలు, తెనాలి జయశ్రీ గిఫ్ట్ సెంటర్ నిర్వాహకులు వెంకటేశ్వరరావు రూ.20వేలు, పంచాయితీరాజ్ డిపార్టమెంట్‌లో పనిచేస్తున్న చంద్రశేఖర్, మూర్తిలు రూ.12వేల రూపాయలు అందించారు. వృద్ధాశ్రమాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడం, ట్రై సైకిళ్ళు, దోమతెరలు దాతల సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తుల్లిమిల్లి పోతురాజు, జి విశ్వనాథుని అంకినీడు, పాల్గొన్నారు.

బాలాజీ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర- వినుకొండ : మార్కాపురం రోడ్డులో శ్రీ బాలాజీ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయము నందు లారీ ఓనర్ల ముఖ్య సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో లారీ ఓనర్ల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లారీ ఓనర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా నాగిరెడ్డి రామిరెడ్డి ఎన్నికవ్వగా వైస్ ప్రెసిడెంట్ గా బి.వి. కోదండరామయ్య, సెక్రటరీగా వై. వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా ఎస్ కె.షరీఫ్, ట్రెజరర్‌గా వీర్రాజు, గౌరవ అధ్యక్షులుగా దొడ్డ అనంతరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను లారీ ఓనర్స్ సభ్యులు పూలమాలలు, దుశాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని లారీ ఓనర్ల సమస్యలపై దృష్టి సారించి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించే దిశగా ముందడుగు వేస్తామని తెలియజేశారు.

సాంబయ్యకు నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర - సత్తెనపల్లి : ప్రజా చైతన్య భారతి ఆధ్వ ర్యంలో బియ్యం సరుకు లను కార్మికునికి అందజే శారు. మంగళవారం వీరాంజనేయ నగర్‌లోని తోపుడు బండి తోలుకు ంటూ జీవనోపాదికి ఇబ్బందులు పడుతున్న ఎస్ సాంబయ్య దంపతు లకు ప్రజా చైతన్య భారతి ఆధ్వర్యంలో బియ్యం సరుకులు అందిం చారు. ఈ కార్యక్రమంనకు ఎస్ సీతయ్య పెద్దింటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు డి. జానకి రామయ్య ప్రతి నెల రెండు సేవా కార్యక్రమలు తగ్గ కుండా చేయాలనీ సభ్యులు అందరు తీర్మానం చేసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి. ఆంజనేయులు కోశాధికారి మల్లేశ్వరావు సెక్రటరీ కె. ప్రేమ్‌కుమార్ నాసరయ్య ప్రసాద్ పి. రామకోటయ్య భవిరిశెట్టి సుబ్బారావు చల్లా పెద మస్తాన్‌రావు ఎ. ప్రభుదాస్ శ్రీరామ్‌మూర్తిహరిబాబు పి.పెద్దన్న రాంబాబు పాల్గొన్నారు.

దాడి కేసులో వైసీపీ నేతల అరెస్ట్

విశాలాంధ్ర-రెంటచింతల : గత నెల 12న తెదేపా పోలింగ్ ఏజెంట్లు సిద్దయ్య, మల్లయ్యలపై దాడికి పాల్పడిన ఘటన నిందితులైన వైసీపీ నేతలను మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఎం. ఆంజనేయులు తెలిపారు. ఉమా మహేశ్వరరెడ్డి వెంకటరెడ్డి, సీతారామిరెడ్డి, మహేష్ రెడ్డి, రామయ్య, కోటేశ్వరరావు, బ్రహ్మారెడ్డి, శ్యామేల్, రామాంజనేయ రెడ్డిలను మాచర్ల కోర్టులో హాజరుపరిచారు. వీరికి 14 రోజుల రిమాండ్ విధించారు. వెంటనే గుంటూరు సబ్‌జైలుకు తరలించినట్లు ఎస్సై వివరించారు.

10 ఫలితాల్లో విద్యార్థికి సత్కారం

విశాలాంధ్ర- వినుకొండ : చింతలచెరువు సత్యనారా యణ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళ వారం స్థానిక కొత్తపేటలో ని గీతాంజలి హై స్కూల్లో 2023 - 2024 సంవత్స రంలో 10 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బి.వర్షిత కు ప్రోత్సాహక నగదు బహుమతితో పాటు దుస్సాలువా, పూలమాల తో, మెమొంటో సత్కారాన్ని అందుకున్న తండ్రి బి. శ్రీనివాసరావు అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు ను దుశాలువా మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి. సుబ్బారావు, జి వి. మాధవరావు, ఎం వి శర్మ తదితరులు పాల్గొన్నారు.

జెండా దిమ్మెలను తొలగించాలి : జనసేన

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలో అనుమతు ల్లేకుండా నిర్మించిన వైసీపీ జెండా దిమ్మెల్ని తొలగించాలని జనసేన నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. గత కొన్ని నెలల క్రితం సత్తెనపల్లి పట్టణంలో వీధికొక వైసీపీ జెండా దిమ్మెని అనుమతుల్లేకుండా, పబ్లిక్ స్థలాల్లో అక్రమంగా నిర్మించారని, అలా అనధికారికంగా, అనుమతు ల్లేకుండా నిర్మించిన వైసీపీ జెండా దిమ్మెల్ని తక్షణమే చట్టప్రకారం తొలగించవలసిందిగా మున్సిపల్ కమీషనర్ షమ్మికి జనసేన పార్టీ తరఫున మంగళవారం ఫిర్యాదు చేశారు. జనసేన నాయకుడు కొమ్మి శెట్టి సాంబశివరావు మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకీ ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నదని గత ప్రభుత్వాలు ప్రజల ఇబ్బందులను పట్టించుకోలేదని ఇప్పటికైనా అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా పట్టణంలోని వీధులలో ఏర్పాటుచేసిన పార్టీ జెండాలను తొలగించాలని ఆయన మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

సిద్ధాంత భగవద్గీతపై గ్రామాల్లో ప్రచారం

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో పలు గ్రామాలలో మంగళవారం త్రైత సిద్ధాంత-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక చిలకలూరిపేట కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచార కార్యక్రమం జరిగింది. మండలంలో పరగటిచర్ల గ్రామంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న త్రైత సిద్ధాంత-ప్రబోధ ఇందూ జ్ఞాన వేదిక చిలకలూరిపేట కమిటీ అధ్యక్షుడు యద్దనపూడి వీరాంజనేయులు మాట్లాడుతూ త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపు మాపవచ్చునన్నారు. ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఉపయోగపడుతుందని, ప్రజలలో దైవభక్తి పెంపొందించడానికి, సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని త్రైత సిద్ధాంత భగవద్గీత దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక చిలకలూరిపేట కమిటీ సభ్యులు రామాంజ నేయులు, వెంకట్రామిరెడ్డి, గంగయ్య, కోటేశ్వరమ్మ, సామ్రాజ్యమ్మ, పుల్లయ్య, స్వర్ణ, పాల్గొన్నారు.